కూసుమంచి ఎస్ఐగా రమేష్

- బాధ్యతలు చేపట్టిన అనంతరం సీఐని కలిసి ఎస్ఐ

కూసుమంచి, నవంబర్ 8(విజయంన్యూస్): కూసుమంచి ఎస్ఐగా రమేష్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు



కూసుమంచి ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన నందీఫ్ రెండు నెలల పాటు సెలవులో బయటకు వెళ్లడం వల్ల ఆయన స్థానంలో ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన రమేష్ ను కూసుమంచి ఎస్ఐగా బదిలీ చేస్తూ ఖమ్మం పోలీస్ కమీషనర్ విష్ణు.ఎస్.వారియర్ ఉత్తర్వులను జారీ చేశారు. దీంతో రమేష్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం కూసుమంచి సీఐ సతీస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం సీఐ బుకేతో స్వాగతం పలికారు. ఇప్పటి వరకు కూసుమంచిలో ఎస్ఐ గా నందీఫ్ చాలా సుదీర్ఘ సమయం పాటు పనిచేశారు. పనిచేసినంత కాలం ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం పనిచేసినట్లు ఆయనకు మంచిపేరు ఉంది. ఉన్నవారు, లేని వారు, పేద, ధనిక అనేది లేకుండా రాజకీయాలకు అతీతంగా పాలన కొనసాగించారని ప్రజలు చెబుతున్నారు. నూతనంగా వచ్చిన ఎస్ఐ రమేష్ కూడా అదే తరహాలో పనిచేసి ప్రజల మన్ననలను పొందాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఎంపీ నామ సంతాపం

ఖమ్మం, నవంబర్ 8: టిఆర్ఎస్ నాయకులు, నల్గొండ జిల్లా ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బూడిద భిక్షమయ్య గౌడ్ తండ్రి, బూడిద సోమయ్య (95) మరణం పట్ల టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. బూడిద భిక్షమయ్య గౌడ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బూడిద భిక్షమయ్య గౌడ్ కుటుంబ సభ్యులతో నాకు మంచి పరిచయం ఉందన్నారు. సోమయ్య ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని ప్రార్థిస్తున్నానని నామ పేర్కొన్నారు.

ఉన్మాదాన్ని పెంచుతున్న బిజెపి ఓటమి భరించలేకనే కమ్యూనిస్టులపై విమర్శలు

- సిపిఐ నేత బాగం

ఖమ్మం,నవంబర్ 8(విజయంన్యూస్): దేశంలో ఉన్మాదాన్ని పెంచుతూ ప్రజల మధ్య విభజన తీసుకు వస్తున్న బిజెపికి ఇక కాలం చెల్లనుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. కమ్యూనిస్టుల గురించి కనీసం మాట్లాడే అర్హత లేని కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడడం, విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎప్పుడో ఓసారి తాను ఉన్నానంటూ ప్రకటనలు ఇచ్చే శ్రీధర్ రెడ్డి కమ్యూనిస్టులను విమర్శించడం ఆయన దిగజారుడు తనాన్ని తెలియజేస్తుందని మునుగోడులో ఓటమిని సహించలేక బిజెపి నేతలు అవాక్కులు చేవాక్కులు పేలుతున్నారని హేమంతరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా బిజెపి మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందని రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందని హేమంతరావు తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తూ కార్పొరేట్ శక్తుల అడుగులకు మడుగులు ఒత్తుతున్న బిజెపిని ఎదుర్కొనేందుకు కమ్యూనిస్టులు ముందు వరుసలో నిలుస్తారని ఆయన తెలిపారు. 2023లో కాదు కదా 2053లో కూడా తెలంగాణలో బిజెపి అధికారంలోకి రాదని బిజెపి నేతల కలలు కల్లలు కాక తప్పవన్నారు. తాము ఎప్పుడు సైద్ధాంతిక లక్ష్యంతో ముందుకు సాగుతామని బిజెపి లాంటి ఉన్మాద శక్తులను అడ్డుకునే విషయంలో ముందు వరుసలో నిలబడతామన్నారు. దేశ వ్యాప్తంగా బిజెపిని నిలువరించేందుకు తగు కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని హేమంతరావు తెలిపారు.

ఘనంగా టి.పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

బూర్గంపహాడ్, నవంబర్ 08(విజయం న్యూస్): అంజనాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ షోషల్ మీడియా తేజవత్ హరీష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా పీసీసి అధ్యక్షుడు రేవంత్

రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మహిళ ప్రధాన కార్యదర్శి సుగుణ,వీరు, జయంత్,ఊసేన్, అనిల్, రాముడు, ఊసేన్,శంకర్ సురేష్, నాగరాజు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఖమ్మం జిల్లాలో ఎంపీ నామ పర్యటన

ఖమ్మం, నవంబర్ 8: టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం నుంచి టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు, పార్టీ ప్రజా

ప్రతినిధులు, నాయకులతో కలసి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. కూసుమంచి మండలం కేశవాపురం, నేలకొండపల్లి, ఆ మండల పరిధిలోని కొత్తూరు, ఖమ్మం కార్పొరేషన్, ఖమ్మం రూరల్ తదితర మండలాల్లో నామ పర్యటిస్తారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను నామ పరామర్శిస్తారు. అలాగే గురువారం మధిర నియోజక వర్గంలో కూడా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎంపీ నామ క్యాంప్ కార్యాలయం కోరింది.

అక్రమం బట్టబయలు

- శ్రీ బాలాజీ హాస్పిటల్‌పై తప్పుడు ఫిర్యాదు దారునిపై కోర్టు సీరియస్
- సీసీ కెమెరాలో అడ్డంగా దొరికిన నిందితులు
- కేసు నమోదుకు న్యాయస్థానం ఆదేశం.
- అరెస్ట్ చేసి కోర్టు ముందు ప్రవేశ పెట్టిన పోలీసులు.
- విలేకరుల సమావేశంలో బాధిత వైద్యుడు డా.శ్యామ్ కుమార్ వెల్లడి

ఖమ్మం, నవంబర్8 (విజయంన్యూస్): వైద్య వృత్తిని దైవంలా భావించి, కరోనా కష్టకాలంలో వేలాది మందికి సేవలు అందించిన తనపై, తన హాస్పిటల్ శ్రీబాలాజీ చెస్ట్ హాస్పిటల్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసిన వ్యక్తుల కుతంత్రాన్ని గౌరవ న్యాయ స్థానం ఎదుట బట్టబయలు చేయడంతో వారిపై కేసు నమోదు చేయాలని కోర్టు ఆదేశించిందని ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ చాతీ వైద్యుడు డాక్టర్. జి. శ్యామ్ కుమార్ అన్నారు. మంగళవారం ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ... ఖమ్మం నగరంలోని పాత సీపీఎం కార్యాలయం సమీపంలో శ్రీ బాలాజీ చెస్ట్, దయాబెటీస్ హాస్పిటల్ ను కొనేళ్లుగా ప్రముఖ చాతీ వైద్యనిపుణులుగా తాను నిర్వహిస్తున్నానని డా. గుగులోత్ క్యామ్ కుమార్ అన్నారు. పల్మనాలజీ వైద్యంతో పాటు, దయాబెటీస్ పేషెంట్లకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నానని తెలిపారు. అప్పటికే వేరే ప్రయివేటు హాస్పిటల్లో కొద్దిరోజులు పాటు చికిత్స అందించి, తగ్గకపోవడంతో కరోనా వ్యాధితో నీరసంగా ఉన్న భద్రయ్యను రాత్రి 11 గంటల సమయంలో హాస్పిటల్లో చేర్చారని. తెలిపారు. రోగిని పరిశీలించిన అనంతరం రోగి పరిస్థితి కాస్త ఆందోళన కరంగా ఉందని రోగి తరపు బంధువులకు తెలిపానని అన్నారు. దీనికి రోగి తరపు బంధువులు తనను బతిమాలి ఎలాగైనా చేర్చుకోవాలని పట్టుపట్టారని తెలిపారు.. అందుకు గాను రోగి పరిస్థితి మరింత విషమించినా, రిస్కయినా పర్వాలేదంటూ ముందు ట్రీట్ మెంట్ స్టార్ట్ చేయాలంటూ బతిమాలారని అన్నారు. రోగిని హైదరాబాద్ తీసుకెళ్లే ఆర్థిక స్తోమత లేని వాళ్ల పరిస్థితి చూసిన తాను మానవత్వంతో పేషెంట్ ను ఇన్ పేషెంట్ గా చేర్చుకుని వైద్యం స్టార్ట్ చేశానని తెలిపారు. రోగికి కరోనా పరీక్షలు నిర్వహించి వెంటనే రెమిడిసీవర్ ఇంజక్షన్ కావాలంటూ స్లీప్ రాసి బయట తెచ్చుకోవాలని చెప్పానని అన్నారు. దీనికి గాను రోగి కుమారుకు సందీప్, బాసముంది కల్యాణ్ ఇద్దరూ బయట వేరే చోట రెమిడిసీవర్ (అప్పుడే మార్కెట్లోకి కొత్తగా వచ్చిన పౌడర్ జేస్ట్) ఇంజక్షన్ తెచ్చుకున్నారని అన్నారు. వారు తెచ్చుకున్న అంజక్షన్ ను హాస్పిటల్ సిబ్బంది వారి సమక్షంలోనే రోగికి ఇంజక్షన్ చేశామని తెలిపారు. ఆ తర్వాత రోగి క్రమక్రమంగా కోలుకుంటున్న క్రమంలో ఈ పరిస్థితుల్లో రోగి తరుపు బంధువులు భద్రయ్యకు వెంటిలేటర్ కావాలంటూ తనపై ఒత్తిడి తెచ్చారని తెలిపారు. అందుకు గాను వెంటిలేటర్ అవసరం లేదనీ, పల్స్, హార్ట్ బీట్, సాచ్యురేషన్ బాగానే ఉన్నాయని చెప్పడంతో అయినా సరే. ఎందుకైనా మంచికి వెంటిలేటర్ పెట్టాల్సిందేనని ఒత్తిడి చేశారని అన్నారు..

వాస్తవం ఇలా ఉండగా హాస్పిటల్ నిర్లక్ష్యం వల్లనే చనిపోయాడంటూ రోగి తరపు బంధువులు అతను చనిపోయిన రెండు వారాలకు ఖమ్మంలోని టూ టౌన్ పోలీస్టేషన్లో తనపైనా, తన సిబ్బందిపైనా ఫిర్యాదు చేశారని తెలిపారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి తనను, తన సిబ్బంది ఇద్దరిని అరెస్టుచేసి రిమాండ్ చేశారని తెలిపారు. ఇలా జైబులో మానసిక వేదన అనుభవించి, చెయ్యని నేరానికి శిక్ష అనుభవిస్తూ ముగ్గురం నిద్రలేని రాత్రులు గడుపుతూ సమాజం దృష్టిలో ద్రోహులుగా చిత్రీకరించబడ్డామని తెలిపారు. ఈ క్రమంలోనే తాము బెయిల్ పై బయటకు వచ్చిన తరువాత సీసీ టీవీ
పుటేజీని పరిశీలిస్తే వారు తమ అనుమతి లేకుండా, పేషెంట్ను తీసుకెళ్లినట్టు, కేసు షీట్ కూడా తీసుకెళ్లినట్టు రుజువైందని అన్నారు. దీంతో తమకు జరిగిన అన్యాయాన్ని కోర్టులో వివరించి, వాస్తవాలను కోర్టులో సమర్పించడంతో వాస్తవ విషయాన్ని పరిశీలించిన గౌరవ న్యాయస్థానం సదరు నిందితులపై కేసు నమోదు చేయాలని ఖమ్మం లూ టౌన్ ఎస్ హెచ్ ఓ కు కోర్టు ఆదేశించిందన్నారు. దీంతో టూ టౌన్ పోలీసులు తసుపై తప్పుడు ఫిర్యాదు చేసినందుకు గాను. సందీప్, కల్యాణ్ పై సెక్షన్ 379, 447, 451,462, రెడిబెత్ 34 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసి, కోర్టు ముందు ప్రవేశ పెట్టారని తెలిపారు. తమ పేషంటు ను తామే తప్పించామనీ, కేస్ షీట్ను ధ్వంసం చేసినట్టు, తప్పు చేశామని పోలీసుల ఎదుట ఒప్పుకున్నారని తెలిపారు. ఇప్పుడు న్యాయ స్థానంలో మాకు న్యాయం లభించిందనీ, తప్పుడు ఫిర్యాదు చేసిన వారికి సరైన శిక్ష పడేంత వరకూ పోరాడతామనీ, న్యాయ స్థానంలో మాకు న్యాయం లభిస్తుందన్న నమ్మకం. ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఘనంగా రేవంత్ పుట్టిన రోజు వేడుకలు

- వాడవాడల వేడుకలను జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- అన్నదానాలు, పండ్లు పంపిణి చేసిన కార్యకర్తలు,అభిమానులు

ఖమ్మంప్రతినిధి, నవంబర్ 8(విజయంన్యూస్): తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు, మల్కాజగిరి ఎంపీ రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను మంగళవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కేక్‌లు కట్ చేసి, స్వీట్లు పంపిణి చేసుకున్నారు. చాలా చోట్ల అన్నదానాలు చేయగా, ఆసుపత్రుల్లో పండ్లు, పాలు, రొట్టేలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా టపాసులు

కాల్చుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని గ్రామాల్లో పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. కార్యకర్తలు, నాయకులు యమజోష్‌గా ఉంటూ నినాదాలు చేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు చేశారు.

ఖమ్మం నగరంలో అన్నదానం

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఖమ్మం నగరంలో ఖమ్మం జిల్లా సభ్యులు. సర్పంచ్ కేతినేని వేణు, చల్లగుండ్ల సాయి తేజ, దరావత్ ఆనంద్ కుమార్, నంబూరి నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. ఖమ్మం లోని అన్నం పౌండేషన్ అన్నం సేవా సమితి అనాథ శరణాలయంలో రేవంతన్న జన్మదినం వేడుకలు కేక్ కటింగ్ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర నాయకులు మిక్కిలినేని నరేంద్ర, వడ్డెబోయిన నరసింహారావు, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మిక్కిలినేని మంజుల, కాంగ్రెస్ నాయకులు ముస్తఫా, సర్దార్, మరియు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, ఖమ్మం రూరల్ నాయకులు మద్ది వీరారెడ్డి , లింగ శ్రీను, తిప్పిరెడ్డి వీరారెడ్డి, బోయిన సంగయ్య, కందుకూరి వెంకటనారాయణ, వంగూరి రవి, ఎస్సీ సెల్

మండల అధ్యక్షులు కామేపల్లి కవిరాజు, ముదిగొండ మండల యువజన నాయకులు కుక్కల గోపి, ధనియాకుల సంపత్ భూక్య సిద్దు, భూక్య గణేష్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కూసుమంచి,తిరుమలాయపాలెంలో

కూసుమంచి మండలంలోని జీళ్లచెరువు, నాయకన్ గూడెం, గట్టుసింగారం, పాలేరు, ఎర్రగడ్డతండా తదితర గ్రామాల్లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అలాగే తిరుమలాయపాలెం మండలంలోని జడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్ నాయకత్వంలో ఘనంగా రేవంత్ రెడ్డి వేడుకలును జరుపుకున్నారు. ఐఎన్టీయుసీ నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ ఆఫీస్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు మిక్కిలినేని మంజుల నరేంద్ర, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డెబోయిన, దీపక్ చౌదరీ, సంపటం నర్సింహారావు, సంపేట శ్రీను,గంగిశెట్టి శ్రీను,సర్దార్,విప్లవ్ సూరిబాబు, గాడిరిబాబు, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్జేసి కృష్ణకు పుట్టిన రోజు వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన బిసి సంఘం,అభిమానులు, నాయకులు

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్): విద్యా వేత్త,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ జన్మ దినం సందర్భంగా ఖమ్మం నగర వ్యాప్తంగా పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నారు. ఎస్బీఐటీ, ఆర్జేసీ కళాశాల ఇతర వాళ్లంతా ఘనంగా వేడుకలను జరిపించారు. ఆపార్టీ అనుబంధ బిసి సెల్ నాయకుల తో పాటు పలువురు బిసి సంఘం నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణ భవిష్యత్ లో ఇటువంటి పుట్టిన రోజు వేడుకలను మరిన్ని జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టి. ఆర్.ఎస్.పార్టీ అనుబంధ బిసి సెల్ నగర అధ్యక్షులు మేకల సుగుణారావు, నాయకులు గౌరోజు వసంత బాబు, జెమిని వెంకటేశ్వర్లు, తంగిల్ల పల్లి శ్రీను,సతీష్, జక్కుల వెంకట రమణ, సుంకర నరసింహారావు,తెలంగాణ బిసి జెఏ సి నాయకులు పెరుగు వెంకట రమణ లతో పాటు పలువురు బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

కళాశాల వద్ద విద్యావేత్త,ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అధినేత, టి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు మంగళవారం ఆయా విద్యా సంస్థలలో ఘనంగా

నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు ఆయనతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిదంగా పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల బాధ్యులు కూడా ఆయనతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్.బి. ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.రాజ్ కుమార్ ,ఆర్ జేసి కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శివ కుమార్,ఆయా కళాశాలల వైస్ ప్రిన్సిపాల్స్ గంధం శ్రీనివాస రావు, ఎ.లింగయ్య,ఎస్.బి. ఐ.టి.కళాశాల అకాడమిక్ డైరెక్టర్లు ఎ.వి.వి.శివ ప్రసాద్,సుభాష్ చందర్,జి. ప్రవీణ్, ఆర్జే సి కళాశాల సైన్స్ ఇంచార్జీ ఉపేందర్, లక్ష్మీపతి ఆయా కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త మేడేపల్లిని సందర్శించిన డి ఎం అండ్ హెచ్ ఓ

ఏన్కూరు, నవంబర్ 8(విజయం న్యూస్): ఏన్కూరు మండలం కొత్త మేడేపల్లి గిరిజన గ్రామాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాలతి సందర్శించారు. ఆదివారం ఈ గ్రామానికి చెందిన చిన్నారి సుక్కి ఖమ్మంలో మృతి చెందడం, అంబులెన్స్ లేక చిన్నారి మృతి దేహాన్ని బైక్ పై 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న స్వగ్రామానికి తీసుకువచ్చిన హృదయ విదారక సంఘటన తెలిసిందే. ఈ విషయం పత్రికల్లో రావడంతో స్పందించిన డిఎం అండ్ హెచ్ ఓ మాలతి ఆ గిరిజన గ్రామాన్ని సందర్శించారు. వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగలేదని, అంబులెన్స్ కూడా అందుబాటులో ఉందని తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ చిన్నారి మృతి చెందడం బాధాకరమే అన్నారు. ప్రధానంగా గ్రామంలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఈ గ్రామంలో వైద్యానికి ఏఎన్ఎం అందుబాటులో ఉంటున్నదని తెలిపారు. జరిగిన ఘటనపై అక్కడి

గిరిజనులతో మాట్లాడి వివరాలు తీసుకున్నారు. ఈ ఘటనపై పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అక్కడి అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించారు. పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సీతారాం, ఎంపీపీ వరలక్ష్మి, డాక్టర్ పవన్ కుమార్, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విజయం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
జిల్లా అనుబంధం

రాహుల్‌తో కదం కలిపిన యువజన నేత అంజనీ

- 375 కిలోమీటర్ల జోడో యాత్ర
- రాహుల్ తో నడవడం నా అదృష్టం అంజనీ

నేలకొండపల్లి, నవంబర్ 8 (విజయం న్యూస్): కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణ రాష్ట్రంలో 12 రోజుల పాటు సాగింది. ఈ యాత్రలో ఖమ్మం జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లి రాహుల్ గాంధీతో కలిసి నడిచారు. కానీ కొందరు మాత్రమే ఆయనతో 12 రోజుల పాటు కలిసి నడిచారు. అందులో ఒకరైన యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ రాహుల్ తో కలిసి 375 కిలోమీటర్లు నడిశారు. ఈ సందర్భంగా అంజనీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క ఆదేశానుసారం భావిభారత ప్రదాని రాహుల్ గాంధీ తో కలిసి నడవడం అదృష్టంగా భావిస్తున్నారు. భారత్ జొడో యాత్రలో పాల్గొనేందుకు సహకరించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు రాయల నాగేశ్వరరావు కు అలాగే యువజన కాంగ్రెస్ నేతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

మల్లేపల్లి గాయత్రి పీఠంలో పలు కార్యక్రమాలు

ఖమ్మం నవంబర్ 8: శ్రీ సత్య సాయి సేవ సంస్థ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రఘునాధపాలెం మండలం మల్లేపల్లి గ్రామపంచాయతీలో గల శివాయి గూడెం గ్రామ శివారులో ఉన్న గాయత్రి పీఠంలో గాయత్రి మాత ఉపాసకులు పోతగాని శ్రీనివాస్ సమక్షంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. జనవరి మాసంలో తలపెట్టనున్న రైతు పుట్టపర్తి యాత్ర లో భాగంగా సన్నా

హాక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తొలుత గోపూజ, యజ్ఞ కార్యక్రమాలను చేపట్టి, సేంద్రియ వ్యవసాయం, పకృతి వైద్యం, ఆయుర్వేద విధానాలపై అవగాహన కల్పించారు. సమాజం లో రైతులంటే గౌరవం పెంపొందించే కార్య క్రమాన్ని తమ శ్రీ సత్య సాయి సేవ సంస్థ కృషి చేయాలని సంకల్పించింది అని పెరుకున్నారు. జనవరి 26,27,28 వ తేదీ లలో రైతు పుట్టపర్తి యాత్ర ప్రారభమవుతుంది అని తెలిపారు. సామాన్య రైతులు ఉత్తమ రైతు లు గా తీర్చి దిద్దడం తమ లక్ష్యమన్నారు. అనంతరం శాఖాహార సహపంతి భోజనాలను ఆరగించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్ రావు, ఆది గురు భారత్ ఫౌండర్ గోపి మాధవ్, వనమూలిక వైద్యులు నాగభూషణం, రైతు నాయకులు మందడపు సుధాకర్, యుగ పరివర్తన మిషన్ బాధ్యులు, గాయత్రి పీఠం నిర్వాహకులు, గాయత్రి మాత ఉపాసకులు పోత గాని శ్రీనివాస్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మట్టా దుర్గాప్రసాద్ రెడ్డి ,జ్వాల నరసింహారావు గౌడ్, బాలకృష్ణారెడ్డి ,వెంకటేశ్వర రావు, కే. భాస్కర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను దేశం కోరుకుంటుంది...!

- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మంత్రి కేటీఆర్ కు అభినందన

హైదరాబాద్: సీఎం కేసీఆర్‌ను దేశం కోరుకుంటుందని తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మునుగోడులో తెరాస పార్టీ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం తెరాస పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినం

దనలు తెలిపారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన మునుగోడు ఉప ఎన్నికపై దేశం యావత్తు దృష్టిసారించిందని అలాంటి తరుణంలో తెరాస పార్టీ విజయం సాధించడం దేశానికే గర్వకారణం అని తెలిపారు. రాబోవు రోజుల్లో దేశరాజకీయాల్లో సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషిస్తారని పేర్కొ నడంలో ఎటువంటి సందేహం లేదని ఈసందర్భంగా పొంగులేటి ధీమా వ్యక్తం చేశారు.

దేవాలయాలు మూసివేత

ఏన్కూరు, నవంబర్ 8(విజయం న్యూస్): చంద్రగ్రహణం సందర్భంగా మండలంలోని దేవాలయాలు మూసివేశారు. మంగళవారం ఉదయం ఆలయాలను మూసివేశారు. ఏన్కూరు, గార్లఒడ్డు, ఇమామ్ నగర్, టియల్ పేట,

తిమ్మరావుపేట, నాచారం తదితర గ్రామాల్లోని దేవాలయాలను మూసి వేశారు. తిరిగి బుధవారం ఉదయం సంప్రోక్షణ అనంతరం దేవాలయాలను తెరుస్తారు.

శ్రద్ధాంజలి ఘటించిన అశ్వాపురం మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు

అశ్వాపురం నవంబర్ 8 (విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం జగ్గారం గ్రామంలో కొల్లిపాక సైదులు 56 సం" తో అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మరణించడంతో వారి స్వగృహమునకు వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన అశ్వాపురం మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్,వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,మండల బి.ఆర్.ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్,జగ్గారం సర్పంచ్ సున్నం రాంబాబు,మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రచారా కార్యదర్శి గడకారి రామకృష్ణ, నియోజకవర్గ యువజన విభాగం ఉప అధ్యక్షుడు లంకెల రమేష్,సీనియర్ నాయకులు చిలక వెంకటరమయ్య,చంచ్చు రామూర్తి,కంసాని సత్యనారాయణ,మండల మైనార్టీ సెల్ కమిటీ అధ్యక్షులు ఎస్.కె నయీమ్,మండల యువజన విభాగం అధ్యక్షులు గద్దల రామకృష్ణ,యువజన విభాగం ప్రచార కార్యదర్శి జూపెల్లి కిరణ్,నాయకులు దారావత్ సోమ్లా,మడిపెల్లి రమేష్,మర్రి రాంబాబు,మందా రాంబాబు,కరకాపల్లి డేవిడ్,బొల్లు కోటయ్య,గుండెబోయేనా మల్లయ్య,మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి గజ్జి లోహిత్ యాదవ్,కలవ శాంసన్,మేకల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పిసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

అశ్వాపురం నవంబర్8 (విజయం న్యూస్): అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదిన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా జరుపుకోవడం జరిగింది. టాటా ఏసీ యూనియన్ అడ్డాలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాదె కేశవరెడ్డి, మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య,

ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ,బాణ సంచా కాల్చి, స్వీట్స్ పంచడం, అత్యంత ఘనంగా జరుపుకోవడం జరిగింది. తధాంతరం రేవంత్ రెడ్డి పేరు మీద గుళ్లో పూజ నిర్వ హించడం జరిగింది. ఇలాంటి పుట్టిన రోజు మన నాయకుడు మరెన్నో జరుపుకోవాలని మండల కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో టాటా ఏసీ యూనియన్ నాయకులు పున్నారెడ్డి, క్రాంతి ,చారి, అరవింద్ ,శేషగిరి ,సాగర్ ,రాంబాబు ,యూత్ కాంగ్రెస్ నాయకులు బొల్లినేని సురేష్ , ఎస్సీ సెల్ అధ్యక్షుడు మచ్చ నరసింహారావు, కరుణ్ కుమార్ ,గజ్జి మనోజ్ ,తదితరులు పాల్గొన్నారు.

స్వంత ఇంటి పథకం సింగరేణిలో అమలు చేయాలి

మణుగూరు నవంబర్ 8 (విజయం న్యూస్): సొంత ఇంటి పథకాన్ని సింగరేణిలో అమలు చేయాలని సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెపిసిసిఐ సభ్యులు మంద నరసింహారావు అన్నారు. మంగళవారం సిఎస్పీలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గత ఎన్నికల సందర్భంగా సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం, పేర్ల మార్పిడి, డిపెండెంట్ వయస్సు 35 నుంచి 40 కి పెంపు, పేర్క్ పైఇన్కమ్ టాక్స్ మాఫీ, తదితర డిమాండ్లను గత ఐదు సంవత్సరాలుగా అమలు చేయకపోవడం వలన కార్మికులకు అన్యాయం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా వాటిని అమలు

చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఉన్నదన్నారు.సింగరేణి ఎన్నికలకు ముందే వాటిని ప్రకటించాలని అన్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు కార్మికులంతా సమ్మె మూడు రోజులు విజయవంతం చేశారన్నారు .ఈ సందర్భంగా ఆర్ఎల్సి వద్ద జరిగిన అగ్రిమెంటులో పేర్ల మార్పిడి, అండర్ గ్రౌండ్ లో అన్ఫిట్ అయిన మైనింగ్, టెక్నికల్, ఈ పి ఆపరేటర్లకు సూటబుల్ జాబు ఇవ్వాలని అన్నారు. సింగరేణి యాజమాన్యం , రాష్ట్ర ప్రవేతన ఒప్పందం ఆలస్యానికి కేంద్ర ప్రభుత్వం విధించిన డిపిఈ గైడ్లైన్స్ ప్రధాన కారణమని దాన్ని అడ్డంగా పెట్టుకుని యాజమాన్యం చర్చలలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అన్నారు .ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకోవాల్సిన పరిస్థితి ఉత్పన్నమవుతున్నదని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు టీవీ ఎం వి.ప్రసాద్, వల్లూరి వెంకటరత్నం రాష్ట్ర నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, కోడిశాల రాములు, రామ్మూర్తి, విల్సన్, లక్ష్మణరావు, ఎం లక్ష్మణరావు, బొల్లం రాజు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

చిన్నారి కుటుంబాన్ని ఆదుకోవాలి

- తెలంగాణ గిరిజన సంఘం

ఏన్కూరు, నవంబర్ 8(విజయం న్యూస్): మండల పరిధిలోని కొత్త మేడేపల్లి గ్రామంలో సకాలంలో వైద్యం అందక మృతి చెందిన చిన్నారి వెట్టి సుక్కి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం, సిపిఎం పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక తహసిల్దార్‌కు చిన్నారి కుటుంబాన్ని ఆదుకోవాలని, గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం మాట్లాడుతూ



చిన్నారి కుటుంబానికి రూ. 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయాలని, అదేవిధంగా గ్రామంలోని ఆదివాసీలు గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. కొత్త మేడేపల్లి గ్రామంలో 60 కుటుంబాలకు చెందిన దాదాపు 270 మంది ప్రజల జీవిస్తున్నారన్నారు.

రోడ్లు, విద్య, వైద్యం, విద్యుత్తు, మంచినీటి, పోడు భూములు, పౌష్టికాహారం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు వంటి తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు దొంతబోయిన నాగేశ్వరరావు, ఏర్పుల రాములు, ఇటకాల లెనిన్, శ్రీను, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక వైభవంగా 'ధర్మశాస్త'

- రోటరీనగర్ లో 10 ఏళ్లుగా మండలం రోజులపాటు అయ్యప్పలకు నిత్య అన్నదానం
- ప్రతిరోజూ 1000 మంది స్వాములకు అన్నప్రసాద వితరణ
- అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి ప్రయత్నాలు

ఖమ్మం, నవంబర్ 8(విజయంన్యూస్): అయ్యప్పమాలధారణ స్వాములకు నిత్యం అన్నదానమంటే మాటలా..? ఎంత ఖర్చుతో కూడిన విషయం.. అయినప్పటికి ధర్మశాస్త అన్నదానం ట్రస్ట్ నిత్యం అన్నదానం చేస్తోంది.. మండలి వరకు ప్రతిరోజు సుమారు 1000 మంది స్వాములకు అన్నప్రసాదాన్ని వితరణ చేస్తున్నారు.. ఇప్పుడే కాదు.. గడిచిన 10ఏళ్లుగా అన్నదానం కొనసాగుతూనే ఉంది.. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఖమ్మం నగరంలోని రోటరీనగర్ రాధాకృష్ణాకాలనీలో 2012లో ధర్మశాస్త అన్నదానం ట్రస్ట్ ను స్థానిక భక్తులు ఏర్పాటు చేశారు. ఆ ట్రస్ట్ లో 90 మంది భక్తులు ఉన్నారు. అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రతి ఏడాది ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులు ప్రతి ఏడాది మాలదారణలో ఉన్న అయ్యప్పస్వాములకు అన్నదానం చేస్తున్నారు. కార్తికమాసం నుంచి అయ్యప్పమాలదారణలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో అప్పటి నుంచి మండలి వరకు అన్నదానం కొనసాగుతూనే ఉంది. ఇప్పటి నుంచే కాకుండా 10ఏళ్ల నుంచి వీరు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఆధ్యాత్మిక కేంద్రంగా రోటరీనగర్‌లో

ఖమ్మం నగరంలోని రోటరీనగర్ ఆధ్యాత్మిక కేంద్రంగా కొనసాగుతుంది. ప్రత్యేకంగా 18 మెట్లతో ఏర్పాటు చేసిన అయ్యప్పపీఠం వేదికగా రోజూ ఆధ్యాత్మిక వైభవం వెల్లివిరుస్తున్నది. ఉదయం నుంచి రాత్రి వరకు అయ్యప్పస్వాములు ప్రత్యేక భజనలు, కీర్తనలు, అయ్యప నామాస్మరణతో ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక చింతనను చాటుతున్నది. కేరళకు చెందిన పెరికమన శ్రీనాథ్ స్వామి పర్యవేక్షణలో ఈ పీఠం వద్ద నిత్య పూజలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రాంతానికి చెందిన మహిళ భక్తులు వంటల తయారీలో స్వచ్ఛందంగా తమ సహకారాన్ని అందిస్తున్నారు. ట్రస్ట్ చైర్మన్ మేకల హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి అట్లూరి మధు, కోశాధికారి టి.వి.పుల్లంరాజు ఆధ్వర్యంలో అన్నదాన ట్రస్ట్ ద్వారా అయ్యప్పలకు నిత్య అన్నదానం నిర్వహిస్తున్నారు.



10 ఏళ్లుగా మాలదారణ స్వాములకు సేవలు అందిస్తున్నాం : మేకల హనుమంతురావు, ట్రస్ట్ చైర్మన్

ధర్మశాస్త అన్నదానం ట్రస్ట్ ద్వారా అయ్యప్పలకు ప్రతియేటా మండలంరోజులపాటు అన్నదానం నిర్వహిస్తున్నాము. కన్నేస్వాములు మొదలుకొని గురుస్వాముల వరకు ఈసారి 1000 మందికి పైగా అన్నదానములో పాల్గొంటున్నారు. తమ ట్రస్ట్ కు చెందిన 90 మంది సభ్యుల సహకారంతో ప్రతియేటా అన్నదానం, ఇతర సేవలు చేస్తున్నాము. కన్నేస్వాములకు ఒక్కొక్కరికి శబరిమలై వెళ్లేందుకు రూ.1000లు అందిస్తున్నాము. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు, ప్లేట్లు, బల్లలు వితరణ చేస్తున్నాము.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి కృషి చేస్తున్నాము : అట్లూరి మధు, ప్రధాన కార్యదర్శి

రోటరీనగర్‌లో ధర్మశాస్త ట్రస్టు ఆధ్వర్యంలో నిత్యం అన్నదానం చేస్తుండగా, అతి త్వరలోనే అయ్యప్ప ఆలయాన్ని నిర్మాణం పూర్తి చేయాలని కృషిచేస్తున్నాము. వివిధ రంగాలకు చెందిన భక్తులు తమ సహకారాన్ని అందించేందుకు ముందుకు వస్తున్నారు. ఆలయ నిర్మాణానికి కావాల్సిన భూమి కోసం విరాళాలు సేకరించడంతోపాటు ప్రభుత్వ ఉన్నతాధికారులకు వినతి చేస్తున్నాము. అవసరమైన స్థలం దొరికిన వెంటనే నిర్మాణ పనులు మొదలుపెడతాం.

నిత్య అన్నదానంకి విశేష స్పందన : ఊట్ల మురళి, కన్నె స్వామి

రోటరీనగర్ లోని ధర్మ శాస్త అన్నదానం ట్రస్ట్ ద్వారా స్వాములకు అన్న ప్రసాద వితరణ కు విశేష స్పందన వస్తుంది.. మునుముందు కూడా ఇంకా ఎంతో మంది స్వాములకు అన్న ప్రసాద వితరణ చేయడానికి కృషి చేస్తున్నాం.

నిత్యం అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉంది :సరిపూడి నాగేశ్వరరావు, భక్తుడు

నిత్యం ఎంతో మంది స్వాములకు అన్న ప్రసాదాన్ని వితరణ చేస్తుండటం చాలా సంతోషంగా ఉంది. ఆసేవ చేసుకునే బాగ్యం కల్గడం చాలా అద్రుష్టం. ట్రస్ట్ ద్వారా మరెన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాము. ఆ అయ్యప్ప దయ వల్లే ఇదంతా చేస్తున్నాము. ఆ స్వామి దీవెనలతో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడతాము.

ఇల్లందు వైస్ చైర్మన్ ఇంటిపై రాళ్ళ దాడి

- ఇంటి అద్దాలు పగలకొట్టిన గుర్తు తెలియని వ్యక్తులు
- సంచలనంగా మారిన రాళ్ళదాడి
- వైస్ చైర్మన్‌ను కలిసి వివరాలు తెలుసుకున్న జడ్పీచైర్మన్

ఇల్లందు,ఖమ్మం, నవంబర్ 8(విజయంన్యూస్): రెండు రోజులుగా రిక్కి వేశారు..సమయం చూశారు.. తెల్లవారుజామున సమాయాన్ని వెంచుకుని వీధిలైట్లన్నింటిని బంద్ చేశారు.. ఇంటి గేటును ధ్వంసం చేసే ప్రయత్నం చేశారు.. అకస్మికంగా ఇంటిపై రాళ్లతో దాడికి పాల్పడ్డారు.. ఆ రాళ్ల సౌండ్ తో వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా, కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.. ఏం జరుగుతోందో అర్థం కాని పరిస్థితి.. ఆ తరువాత చూస్తే రాళ్లదాడి జరిగినట్లుగా గుర్తించిన వైస్ చైర్మన్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వైస్ చైర్మన్ ఫిర్యాదు మేరకు

కేసు నమోదు చేసిన పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే భద్రాద్రికొత్తగూడెం జిల్లా, ఇల్లందు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా ఇంటిపై కొందరు దుండగులు రాళ్లదాడి చేశారు. ఆయన ఇంటిపై మంగళవారం తెల్లవారు జామున సుమారుగా 2 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వీధిలైట్లన్నింటిని తీసేసి ఇంటి గేటుపై దాడి చేశారు. అనంతరం ఇంటిపై రాళ్లదాడి చేశారు. దీంతో ఇంటికి ఉన్న అద్దాలు ధ్వంసమైయ్యాయి. దీంతో వారు ఒక్కసారిగా ఉలిక్కిపడి పెద్ద ఎత్తున కేకలు వేసినట్లు తెలుస్తోంది. దీంతో స్థానికులు లేవడంతో ఆ దుండగులు పరారైయ్యారు. దీంతో తన ఇంటికి దాడి చేయడం జరిగిందని వెంటనే 100కు సమాచారం ఇవ్వగా పోలీ సులు ఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. అనంతరం ఇల్లందు సీఐ బాణోతు రాజు, ఎస్ఐ పరిశీలించారు. సంఘటనపై వైస్ చైర్మన్ ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పలు సీసీ పుటేజీలను పరిశీలించే పనిలో నిమగ్న



మైయ్యారు. కచ్చితంగా నింధితులను పట్టుకుని తీరతామని పోలీసులు చెబుతున్నారు.

నా పార్టీ వాళ్లే నాపై కుట్రపన్ని దాడులు చేస్తున్నారు: వైస్ చైర్మన్

నా పార్టీ వాళ్లే నాపై కుట్రపన్ని, రాజకీయంగా ఎదుగుదలను ఓర్వలేక నాపై దాడులు చేస్తున్నారని వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా ఆరోపించారు. గత కొద్ది రోజులుగా ముగ్గురు వ్యక్తులు నాపై దాడి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని, పలుమార్లు రెక్కి నిర్వహించినట్లు నాకు తెలిసిందన్నారు. నాకు ప్రాణహాని ఉందని తన సన్నిహితులతో రామ్ లాల్ చెప్పడం జరిగిందని ఆరోపించారు. అంతేకాకుండా గత కొంత కాలంగా ఆర్ అండ్ ఆర్ కాలనీలో తన స్థలం ప్రక్కన గల భూమి విషయంలో కోడెం సమ్మయ్య అనే వ్యక్తి కోర్టులో కేసులు వేయడం,అధికారులు ఫిర్యాదు చేయడం జరిగిందన్నానరు. తన సొంత పార్టీ నేత సిరిమల్ల రాజు సైతం తనను ఇబ్బందులకు గురి చేస్తూ తన కదలికలను ఎప్పటికప్పుడు రెక్కీ నిర్వహించడం జరుగుతుందని ఆరోపించారు.తన ఇంటిపై దాడి జరిగిన విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. తన ఇంటిపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

అస్వస్థతకు గురైన జానీ పాషా

రాళ్లదాడి తరువాత ఒకింత భయాందోళనకు గురైన వైస్ చైర్మన్ సయ్యద్ పాషా అస్వస్తతకు గురైనట్లు తెలుస్తోంది. దీంతో ఆయన్ను పట్టణంలోని మోతిలాల్ వైద్యశాలకు తరలించగా, అక్కడ వైద్యులు చికిత్సను అందిస్తున్నారు. అనంతరం అస్వస్థతకు గురైన వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషాను జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ పరామర్శించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ధాన్యం కొనరు కానీ ఎమ్మెల్యేలను కొంటరా?

- కేంద్రంపై మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఫైర్
- ధాన్య భాండాగారంగా తెలంగాణ
- ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా చేపట్టాలి
- ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 380 కేంద్రాలు
- మిల్లర్లతో రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు
- అధికారులకు సూచించిన మంత్రి పువ్వాడ

(ఖమ్మంప్రతినిధి, నవంబర్ 8(విజయంన్యూస్): తల్లికి గాజులు పెట్టలేనోడో..పిన్నికి బంగారు గాజులు పెట్టగలడా అన్నట్లుగా బీజేపీ ప్రభుత్వా పరిస్థితి ఉందని, రైతులు సాగు చేసి పండించిన పంటను కొనలేని కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రంలోని ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తోందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమ్మర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సాగునీటి వలన దేశానికే ధాన్య భాండాగారంగా తెలంగాణ మారిందని, అలాంటి సమయంలో రైతులను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా డొంకతిరుగుడు పనులు చేస్తోందని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ధ్వజమెత్తారు. అన్నదాతల మేలు కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఊరూరా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల వ్యాప్తంగా రెండు, మూడు రోజుల్లోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. ధాన్యం సేకరణ, రవాణా ఏర్పాట్లపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఇప్పటికే ఇరు జిల్లాల కలెక్టర్లు వీపీ గౌతమ్, అనుదీప్‌ను ఆరా తీశారు. పారదర్శకంగా కొనుగోళ్లు చేపట్టాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని రైతులకు కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని టార్పాలిన్లు, గన్నీ బ్యాగులను సిద్ధం చేయాలన్నారు.నిర్ణీత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యాన్ని ప్రభుత్వ కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సూచించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 380 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు పంటను అమ్ముకున్న తర్వాత మిల్లర్లతో ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ధాన్యం మిల్లుకు వెళ్లిన తర్వాత ఎలాంటి కోతలు ఉండొద్దని, ఇలాంటి ఘటనలు తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వడ్లు కొనమంటే కేంద్ర ప్రభుత్వంలోని బీజేపీకి చేతకాదు కానీ రూ. 100ల కోట్లు పెట్టి ఎమ్మెల్యేలను కొంటోందని, కేంద్ర మంత్రులు ధాన్యం కొనుగోలు చేయలేమని చెప్తూ నూకలు తినాలని వెటకారమాడుతున్నారని మంత్రి మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని చెప్పారు. ఎఫ్‌సీఐ నుంచి రావాల్సిన డబ్బులు రాకున్నా తెలంగాణ రాష్ట్రం వరి ధాన్యం కొంటుందన్నారు. గతంలో ఎప్పుడు కూడా ఇంత పంట పండలేదన్నారు.

విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
జిల్లా అనుబంధం

ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఖమ్మం నవంబర్08(విజయం న్యూస్): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఎను ముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం రేవంతన్న అభిమానులు ఖమ్మం జిల్లా సభ్యులు. సర్పంచ్ కేతినేని వేణు, చల్లగుండ్ల సాయి తేజ, దరావత్ ఆనంద్ కుమార్, నంబూరి నరేష్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఖమ్మంలోని అన్నం పౌండేషన్ అన్నం సేవా సమితి అనాధ శరణాలయంలో కేక్ కటింగ్ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర నాయకులు మిక్కిలినేని నరేంద్ర, వడ్డెబోయిన నరసింహారావు, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మిక్కిలినేని మంజుల, కాంగ్రెస్ నాయకులు ముస్తఫా, సర్దార్, మరియు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, ఖమ్మం రూరల్ నాయకులు మద్ది వీరారెడ్డి, లింగ శ్రీను, తిప్పిరెడ్డి వీరారెడ్డి, బోయిన సంగయ్య, కందుకూరి వెంకటనారాయణ, వంగూరి రవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కామేపల్లి కవిరాజు, ముదిగొండ మండల యువజన నాయకులు కుక్కల గోపి, ధనియాకుల సంపత్ భూక్య సిద్దు, భూక్య గణేష్, తదితరులు పాల్గొన్నారు.

కిన్నెర శేషు,కుంజ నాగేంద్రబాబులను కీలక పదవుల్లో నియమించిన మద్దిశెట్టి

సత్తుపల్లి నవంబర్ 08 (విజయం -న్యూస్): భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ చంద్రుగొండ మండల అధ్యక్షులుగా కిన్నెర

శేషు,ఉపాధ్యక్షులుగా కుంజ నాగేంద్రబాబు నీ నియమించినట్టు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షు లు మద్దిశెట్టి సామేలు పత్రికా ప్రకటన ద్వారా ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.వారు చేస్తున్న సేవలను గుర్తించి,ఒక సంవత్సరం పాటు మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా నియమించినట్టు తెలిపారు.

చంద్రగ్రహణం... ఆలయాల మూసివేత

- రోజంతా పూజలు చేయని భక్తులు
- బుధవారం ఉదయం పునదర్శనం

ఖమ్మంప్రతినిధి, నవంబర్ 8(విజయంన్యూస్): చంద్రగ్రహణం కారణంగా ఆలయాలు మూతపడ్డాయి. కార్తికపౌర్ణమి రోజున చంద్రగ్రహణం రావడంతో భక్తులు, పూజారులు ఒక్క రోజు ముందుగానే కార్తీక పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. అనంతరం మంగళవారం ఉదయం నుంచే ఆలయాలను అర్చకులు మూసేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రధాన ఆలయాలైన భద్రాద్రిరామయ్య, జీళ్ళచెరువు వెంకటేశ్వరస్వామి, కూసుమంచి

శివాలయం, జములాపురం వెంకటేశ్వరస్వామి,ఖమ్మం నగరంలో గుంటుమల్లేశ్వరస్వామి, శివక్షేత్రాలతో పాటు విష్ణువోత్సవ ఆలయాలను కూడా మూసివేశారు. అంతేకాకుండా గ్రామాల్లో ఉన్న చిన్నచిన్న ఆలయాలను సైతం అర్చకులు మూసివేశారు. ఇటీవలే కొద్ది రోజుల క్రితం సూర్యగ్రహణంరాగా, ఇప్పుడు చంద్ర గ్రహణం వచ్చింది.దీంతో అర్చకులు ముందుగానే సిద్ధమైయ్యారు. మధ్యాహ్నం నుంచి ఈ చంద్రగహణం పట్టే అవకాశం ఉండగా, ఉదయం 10గంటల నుంచే పూజారులు, భక్తులు గ్రహణాన్ని పాటిస్తూ ఆలయాలను మూసివేశారు.

కూసుమంచి: చంద్రగ్రహణం సందర్భంగా కూసుమంచిలోని కాకతీయుల శివాలయం, ఆంజనేయ స్వామి ఆలయం, జీళ్ళ చెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలతో పాటు అన్ని ఆలయాలను నిత్య కైంకర్య పూజల అనంతరం మూసివేశారు. మధ్యాహ్నం 2.39 గంటల నుంచి సాయంత్రం 6.27 గంటల వరకు గ్రహణం కొనసాగనున్నది. ఈ క్రమంలో ఉదయం వేకువ జామున ఆయా ఆలయ ద్వారాలను తెరిచి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. గ్రహణం ముగిసిన తర్వాత సంప్రోక్షణ, ప్రదోశ కాల పూజలు అనంతరం బుధవారం ఆలయాలు తెరుస్తారు.

గిరిజనుల భూమిని
లాక్కోవలని చూస్తే సహించం

ఖమ్మం రూరల్,నవంబర్ 8(విజయంన్యూస్): 50 ఏళ్లుగా సాగు చేసు కుంటున్నా గిరిజనుడు ధరావత్ లచ్చు భూమిని అధికారులు లాక్కోవాలని చూస్తే సహించేది లేదని గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి

నాయక్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని ఏదులాపురం రెవెన్యూలోని సర్వేనెంబర్ 127/6లో (సూర్య నగర్ లో) గల భూమిని ఖమ్మం జిల్లా గిరిజన సంఘం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు పెద్దపీట వేస్తుంటే ఇక్కడ మాత్రం అధికారులు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇప్పుడు సాగు చేసుకుంటున్న 19 కుంటల భూమికి పట్టాను కూడా ఇచ్చిందన్నారు. కానీ ఖమ్మం రూరల్ తహసిల్దార్ సుమ, ఎంపీడీవో అశోక్లు భూమిని లాక్కుంటామని బెదిరింపులకు పాల్పడటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి దీనిపై స్పందించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాసుబుక్కును లచ్చుకు ఇప్పించాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు భూమిని లాక్కోవాలనే ఆలోచనను విరమించుకోవాలన్నారు. లేకపోతే పెద్ద ఎత్తున గిరిజన సమైక్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి బోడా వీరన్న, జిల్లా అధ్యక్షుడు భారత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణోత్ రామకోటి, జిల్లా నాయకులు పాల్ తీయ శ్రీను, బాణోత్ రాంబాబు, అజ్మీర కిషన్ నాయక్, భూక్య మంగి లాల్, నరసింహ, గుగులోత్ శ్రీను, బాణోత్ గడ్డ నాయక్, బాణోత్ దేవ నాయక్, భూక్య జలామ్ నాయక్, భూక్య రాములు నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కస్నాతండా ,ఎంపీటీసీ బాణోత్ రామ్మూర్తి నాయక్ తదితరులు పాల్గొన్నారు

అమరవీరుల ఆశయాలను
సాధించుదాం: సి వై పుల్లయ్య పిలుపు

కూసుమంచి, నవంబర్ 8(విజయంన్యూస్): సమసమాజం కోసం ప్రాణాలర్పించిన అమరులు నడిచిన మార్గంలో పయనించాలని సిపిఐఎంఎల్ ప్రజా పంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సి వై పుల్లయ్య పిలుపునిచ్చారు. మంగళవారం ముత్యాలగూడెం లో సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో భూమి, భుక్తి, దేశ విముక్తి కోసం పోరాడి ప్రాణాలర్పించిన పోట్ల రామనరసయ్య శ్రీపాదశ్రీహరి, రాయల సుభాష్ చంద్ర బోస్ తదితర అమర వీరుల సభను నిర్వహించారు. సి వై పుల్లయ్య ముఖ్య వక్తగా హాజరై మా ట్లాడుతూ,దోపిడీ వ్యవస్థ మార్పుకై, సమ సమాజ స్థాపనకై ప్రజలకోసం తమ

విలువైన ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయాలను సాధించుటకు జరుగుతున్నకార్మిక వర్గ పోరాటాలలో ప్రజలు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. మోడీ, కే సి యార్ లు దేశాన్ని అదానీ, అంబానిలకు సహజ వనరులను దోచిపెడుతున్నారని, నూటికి 90శాతం సంపద 20శాతం వద్ద ఉన్నదని నూటికి 90మంది దగ్గర 20శాతం సంపదఉన్నదని, ఫలితంగా,పేదరికం తాం డవిస్తుందన్నారు.అమర వీరుల ఆశయాల సాధనకై వారు నడచిన మార్గంలో ప్రజలు పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షులు కె సుబ్బారావు, పార్టీ మండల నాయకులు బొల్లికొండ వీరయ్య, గ్రామ నాయకులు పేరెల్లి కక్కయ్య, కోట వెంకన్న, పేరెల్లి ఉపేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ కుమార్ పాండే మరణం
పార్టీకి తీరనిలోటు

- ఆయన ఆత్మకు శాంతిచేకూరాలి
- ఆయనతో కలిసి పనిచేసిన అనుభవం మరవలేనిది
- పీసీసీ సభ్యులు, ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ జావిద్

ఖమ్మం, నవంబర్ 8: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కాంగ్రెస్ సేవాదళ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కృష్ణ కుమార్ పాండే మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని పీసీసీ సభ్యులు, ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ అన్నారు. ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర తెలంగాణ రాష్ట్రంలో ముగించుకుని

మహారాష్ట్రలో కొనసాగుతుండగా, ఈ పాదయాత్రకు వచ్చిన కృష్ణ కుమార్ పాండే అకాలంగా మరణించారు. పాదయాత్రలో నడుస్తుండగానే కుప్పకూలిన పాండేను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయిన చికిత్స పొందుతూ చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న పీసీసీ సభ్యులు జావిద్ ఆయన మరణం పట్ల చింతిస్తూ నివాళ్లు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులతో పోన్లో మాట్లాడారు. మరణవివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాండేతో ఉన్న పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు. సేవాదళ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కొనసాగుతున్న పాండే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సేవాదళ్ ఇంచార్జ్ గా పనిచేశారని, ఆయనతో పాటు పనిచేసే అవకాశం నాకు దక్కిందన్నారు. 2010లో ఢిల్లీలో నేషనల్ ఇన్స్ట్రక్టర్ ట్రైనింగ్ క్యాంఫ్ జరిగితే అక్కడకు వచ్చిన ఆయనతో 15 రోజుల పాటు కలిసి పనిచేసే అవకాశం వచ్చిందన్నారు. ఆయన నాతో చాలా ఆత్మీయంగా ఉండేవాడని అన్నారు కుటుంబ సభ్యులకు పోన్ చేసి మాట్లాడి, ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశానని తెలిపారు.

ఇసుక అక్రమాలు జరగాలంటే ముందు వీరి అనుగ్రహం పొందాలి...అన్ని అక్రమాల్లో వారి వాటా ముందే తేల్చాలి..లేకుంటే ర్యాంపు నిర్వాహకులని ముప్పు తిప్పలు పెడతారు.లారీ సీరియల్లో వాటా...అదనపు బకెట్లలో వాటా...ఇలా రోజుకు ఒక్కొక్కరికి 10 నుండి 20 వేల రూపాయలు..మరి నెలకు మీరే లెక్కలేసుకోండి.లక్షల్లో సంపాదన..ప్రభుత్వం ఏర్పాటు చేసిన టి ఎస్ ఎం డి సి సిబ్బందే ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు..

టి.ఎస్.ఎం.డి.సి. సిబ్బంది
కనుసన్నల్లోనే అక్రమాలు...?

జీతం మూరెడు...అక్రమ వాటా బారెడు... | నిఘా నేత్రాలు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న టి ఎస్ ఎం డి సి సిబ్బంది...

మణుగూరు /పినపాక, నవంబర్ 08 (విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని జానంపేట,సర్జిత్ పల్లి ఇసుక ర్యాంపులలో అక్రమాలు తారాస్థాయికి చేరుతున్నాయి. ఇసుక ర్యాంపుల్లో అక్రమాలు జరగకుండా చూడాల్సిన టి ఎస్ ఎం డి సి సిబ్బంది ప్రభుత్వ ఆదాయాన్ని నిలువునా దోచుకుంటున్నారు.

ఇసుక అక్రమాల్లో వీరిదే పెద్ద వాటా...అవసరమైతే ఎలా అక్రమం ఎలా చెయ్యాలో కూడా సలహాలు ఇస్తారు.ఇసుక ర్యాంపుల్లో నుండి జీరో లారీకి ఐతే అది వేరే రేటు..ఎక్కడైనా ఎవరైనా ఆపితే.. బ్రేక్ డౌన్ అని చెప్పమని చెబుతారు. కొంతమంది టి ఎస్ ఎం డి సి సిబ్బంది ఐతే ఏకంగా టిప్పర్లను కొనుక్కుని ఇసుక వ్యాపారం చేస్తున్నారంటే...వీరి అక్రమ సంపాదన ఏ మేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు.ఒక్కోసారి ఇసుక ర్యాంపులలో నిర్వాహకులకు తెలియకుండా కూడా టిప్పర్ల ద్వారా ఇసుకను అమ్మి సొమ్ము

చేసుకుంటున్నారు.ఏ రోజు వాటా ఆరోజు ఇస్తేనే అక్రమానికి అడ్డు చెప్పరు.ఈ విషయం పై అధికారులను అడిగితే ఒక్కటే సమాధానం... మా దృష్టికి రాలేదు వస్తే చర్యలు తీసుకుంటాం.ఒకవేళ జిల్లా అధికారులు వస్తున్నారని తెలిస్తే...ఆరోజు అక్రమాలకు పులుస్టాప్ పెడతారు.

అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న అల్లెం కోటిపై
చట్టపరమైన చర్యలు తీసుకోవాలి...

- ఎస్టీ సెల్ అధ్యక్షుడు సకిని బాబురావు డిమాండ్...

మణుగూరు నవంబర్ 8 (విజయం న్యూస్): పినపాక నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంతంలోని ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించుతూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న అల్లెం కోటిపై చట్టపరమైన చర్యలు తీసుకుని అట్రాసిటీ కేసు నమోదు చేయాలని టిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సకిన బాబురావు మంగళవారం డిమాండ్ చేశారు. రోజురోజుకు నియోజకవర్గంలోని ఇతని ఆగడాలు హద్దు మీరు పోతున్నాయని కొత్తగా ఇల్లు కట్టుకోవాలంటే ఇతనికి మామూలు ఇవ్వాల్సిందే లేకపోతే ఏజెన్సీ చట్టాల సంఘపరంగా వారిని వేధింపులకు గురిచేసి డబ్బులు పిండుతుంటాడని నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ భూములకు అల్లెం కోటికి ఏమి సంబంధం..? నియోజకవర్గంలో అక్రమ వసూళ్లు చేసుకోవచ్చని ఏమైనా అధికారిక ఉత్తర్వులు ఈయనకు ఇచ్చారా..? కుల సంఘాన్ని అడ్డుపెట్టుకొని అక్రమ దందాలు మామూలు వసూలు చేయడం తప్ప ఈయన కుల సంఘానికి పేద పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నాడా కష్టాల్లో ఉంటే వైద్యం చేయిస్తున్నాడా. వారికి పలు సేవా కార్యక్రమాలు ఏమైనా చేశాడా అల్లేం కోటి నివాసం ఉంటున్నది ప్రభుత్వ భూమి కాదా..? అది ఏమైనా వారి తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా అతనికి వచ్చిందా కాసినకుంట చెరువును ఆక్రమించుకొని తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా వేసిన చాప పిల్లలను కూడా అమ్ముకుంటూ వ్యాపారం చేయడం మోసం కాదా నువ్వు కుల సంఘం పేరుతో ఎక్కడ మీటింగ్ పెట్టిన అయ్యే ఖర్చు అంతా ఎక్కడిదో అందరికీ తెలుసుఅని చిన్నరాయి గూడెంలో గిరిజన రైతు దగ్గర నుండి పోడు భూముల విషయంలో వారికి న్యాయం చేస్తానని వారి దగ్గర నుంచి సుమారు 70

లక్షలు వసూలు చేసిన ఘనత నీది కాదా..! అన్నారు. అశ్వాపురం మండలం మంచి కంటి నగర్ లో వుకే సతీష్ దగ్గర భూమి విషయంలో న్యాయం చేస్తానని రెండు లక్షల రూపాయలు వసూలు చేసింది నువ్వు కాదా అని గిరిజన నేతలకు ఎలాంటి సమస్యలు ఎదురైన అక్కడికి వెళ్లి సమస్యలను తీవ్రతరం చేసి మళ్లీ దాన్ని నేనే పరిష్కరిస్తారని డబ్బులు గుంజేది నువ్వు కాదా గతంలో నక్సలైట్ గా పనిచేసిన కోటి అలియాస్ నరేంద్ర అక్రమ సంపాదనకు ఆశపడి గిరిజనులను గిరిజనేతరలను అనే తేడా లేకుండా నియోజకవర్గంలో ప్రతి ఒక్కరిని భయానికి మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నావని వారు తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘం మణుగూరు టిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు సకిన్ బాబురావు, పినపాక నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్, మాజీ ఎంపీటీసీ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బార్మవత్ నరసింహరావు, నాయకులు ఊకే సతీష్, మండారి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...

మణుగూరు నవంబర్, 08 (విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ అధ్యక్షతన స్థానిక మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపీసీసీ అధ్యక్షులు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఎనుముల రాబోయే రోజుల్లో ప్రజాస్వామ్యాన్ని బ్రతికించాలంటే కాంగ్రెస్ పార్టీని బలపరచాలని అప్పుడే ప్రజాస్వామ్యం కాపాడబడుతుందని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి, నియోజవర్గ నాయకులు కాటబోయినా నాగేశ్వరరావు,

రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కార్యకర్తల నడుమ అత్యంత ఉత్సాహ భరింతంగా జరిగినవన్నారు. ఈకార్యక్రమనికి ముఖ్య అతిథిగా టిపిసిసి సభ్యులు,నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చంద సంతోష్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ 2023లో విజయ డంక మోగించడం ఖాయమని అన్నారు మునుగోడు ఎలక్షన్స్ లో టిఆర్ఎస్,బిజెపి పార్టీలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినాయని ఆవేదన వ్యక్తం చేసి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షులు కూరపాటి సౌజన్య, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి పెనుగొండ సాంబశివరావు, బీసీ మండల అధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ, ×చీఖజ బూర్గుల వెంకట రత్నం,సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము నాగేంద్రబాబు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కలపోయిన బాలసుబ్రమణ్యం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడి శంకర్,పెనుగొండ శ్రీను, మండల నాయకులు కలబోయినా మాధవ్ రావు యువజన నాయకులు పల్లపు సంపత్, సొలం శివ, మునిగల కళ్యాణ్, నవీన్, సమ్మయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆపద్బాంధవుడు ప్రభుత్వ విప్ రేగా

అశ్వాపురం, నవంబర్ 08(విజయం న్యూస్): పేద ప్రజల ఆపద్భాందవుడు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అని మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్ అన్నారు. మంగళవారం మల్లెల మడుగు గ్రామ పంచాయతీకి చెందిన కత్రం వెంకటేశ్వర్లు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన 94,000/- రూపాయల ఎస్ ఓ సీ లెటర్ను భాదిత కుటుంబ

సభ్యులకు ఆయన అందజేయడం జరిగింది. కిడ్నీ సంబంధిత వ్యాధితో కత్రం వెంకటేశ్వర్లు గత కొద్ది రోజుల నుండి బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుచు న్నారని, కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కోడి అమరేందర్ ద్వారా తెల్పుకున్న ప్రభుత్వ విప్ రేగా ప్రత్యేక చొరవతో కేవలం 48 గంటల్లోనే 94,000/- రూపాయలు ఎస్ఓసి ప్రభుత్వం నుండి మంజూరీ చేయించి వైద్య ఖర్చులకు ఆసర గా నిలవడం పట్ల ప్రభుత్వ విప్ రేగా కు భాదిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి సూదిరెడ్డి సులక్షణ,వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్, మండల బీ ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మండల ప్రచారా కార్యదర్శి గడకారి రామకృష్ణ, సీనియర్ నాయకులు చిలకా వెంకటరామయ్య,చుంచు రామూర్తి,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ నయీమ్, మండల యువజన విభాగం అధ్యక్షులు గద్దల రామకృష్ణ, యువజన విభాగం ప్రచార కార్యదర్శి జూపెల్లి కిరణ్, నాయ కులు దారావత్ సోమ్లా, మడిపల్లి రమేష్,మర్రి రాంబాబు, మందా రాంబాబు, కరకపల్లి దేవిడ్, గౌతమ్,అవినాష్, ఎండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి గజ్జి లోహిత్, కాల్వ సంసోన్ ,మేకల భాస్కర్ తదితరలు పాల్గొన్నారు.

బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

బూర్గంపహాడ్, నవంబర్ 08(విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల ప్రధాన కార్యదర్శి చల్లా వెంకట నారాయణ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు మల్కాజ్గిరి ఎంపీ డైనమిక్ లీడర్ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్గా పేరు

తెచ్చుకున్న నేత ఎనుముల రేవంత్ రెడ్డి అని ప్రస్తుతం ఆయన పేరు వింటేనే అధికార టీఆర్ఎస్ పార్టీకి వెన్నల్లో వణుకు పుడు తుందని సాధారణ జడ్పిటిసి స్థాయి నుంచి రాష్ట్రస్థాయి లీడర్గా ఎదిగిన ఆయన జీవితం ఎందరికో ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా బి బ్లాక్ అధ్యక్షరాలు బర్ల నాగమణి, బూర్గంపాడు టౌన్ అధ్యక్షులు మంద నాగరాజు, సీనియర్ నాయకులు పాశికంట నాగ మురళి,పూల గొండ ప్రభాకర్, భాగి వెంకట్రావు,మాదిశెట్టి లక్ష్మణరావు,గోనెల సడాలు, ఎస్కే చోటే కువారపు,వెంకటేష్, మహిళ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మైపా మణి,పుట్టి లక్ష్మి,రాసమల్ల కమల, బాసిబోయిన పాపారావు తదితరులు పాల్గొన్నారు.